
నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం | 23 నవంబర్ 2024 | పేజీలు 8

# సీఎం సహాయ నిధికి రూ.20,03,655 చెక్కులు అందజేత

**సేకరించిన విరాళాన్ని ముఖ్యమంత్రికి అందజేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్**



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఉదయగిరి నియోజ కవర్గంలోని దాతలు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు అందజేసిన రూ.20,03,655లను ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు చెక్కుల రూపేన అందజేశారు. వరద బాధి తుల కష్టాలను తెలుసుకున్న సేవాభావం కలిగిన వివిధ ప్రాంతాల వారు.. నియోజకవర్గంలోని నాయకులు స్వచ్ఛందంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు విరాళాలు అందజేశారు. ఆ చెక్కులను వెనుకబడిన మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం తరఫున ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అందజేశారు.

## డిప్యూటీ సీఎంను కలిసిన
# ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌ను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రశాంతిరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా పవన్‌కళ్యాణ్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే.. కోవూరు నియోజక వర్గానికి సంబంధించి వివిధ అంశాలను పవన్‌కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లారు. పంచాయతీరాజ్‌కు సంబంధించి గ్రామీణ రోడ్లు, ఉపాధి హామీ పనులు వంటి అంశాలను ఆయన దృష్టికి తెచ్చారు. కోవూరు నియోజకవర్గంలోని గ్రామాలను అభివృద్ధి చేయడంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని విన్నవించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ సీఎంకు విజ్ఞప్తి చేశారు.

## వైసీపీ వారినే కాదు..
# టీడీపీ వారినీ అరెస్టు చేయండి



- మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి
- 5వ పట్టణ వేదయపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

నగరంలోని 5వ పట్టణ పోలీస్ స్టేషన్లో సోషల్ మీడియా వేదికగా వైసీపీ వారిపై కూడా అసభ్యకర పోస్టులు చేసిన వారిని అరెస్టు చేయాలని మాజీ మంత్రి, నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు.

-మిగతా 2లో

## ఎంపీలతో సమావేశమైన
# సీఎం చంద్రబాబు

**హాజరైన నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి**



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రులు, టీడీపీ ఎంపీలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు నివాసంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వివిధ అంశాలపై ఎంపీలకు దిశా నిర్దేశం చేశారు. త్వరలో పార్లమెంటు సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సభలో అనుసరించాల్సిన వ్యూహం, కేంద్రం నుంచి నిధులు రాబట్టే అంశాలపై చర్చించారు.

# ఫీజు రీఎంబర్స్‌మెంట్‌పై వివరణ ఇవ్వాలి

**శాసనమండలిలో మంత్రిని కోరిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రైవేటు విద్యాసంస్థల్లో చదివే పేద విద్యార్థుల ఫీజు రీఎంబర్స్‌మెంట్ సమస్యలపై మంత్రి సమాధానం చెప్పాలని శుక్రవారం శాసన మండలిలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వివరణ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు తక్షణమే చెల్లించాలని కోరారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ఆయా కళాశాలలో సర్టిఫికెట్లు కూడా తీసుకోలేకపోతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా పీజీ విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకాన్ని

-మిగతా 2లో

## ఉన్నత లక్ష్యాలతో..
# బంగారు భవిష్యత్తుకు బాటలు




జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ - డ్రగ్స్ నియంత్రణపై విద్యార్థులకు అవగాహన

**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరుచుకొని.. సమయాన్ని వినియోగించుకుంటూ బాగా చదువుకుని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ పేర్కొన్నారు. జీవితంలో ఉన్నతస్థాయి చేరుకునేలా కలలు కనాలని, అవి సాధించడానికి ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. డీకేడబ్ల్యూ, గీతాంజలి, నారాయణ ఇంజినీరింగ్ కళాశాలల్లో శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. మీ తల్లిదండ్రులు వారి కలలు పక్కనపెట్టి, ఎంతో కష్టపడి చదివిస్తున్నారన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా వారు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. మనం చదువుకున్న చదువు, ఉద్యోగమే మనల్ని కాపాడుతాయన్నారు. అవే మనకు గుర్తింపునిస్తాయన్నారు. మహిళలు, పిల్లలపై జరిగే నేరాల గురించి మాట్లాడుతూ.. మన చుట్టుపక్కల తెలిసిన వారు, బంధవుల ద్వారా పిల్లలపై ఎక్కువగా నేరాలు జరుగుతున్నాయని, తల్లిదండ్రులు పిల్లలను అప్రమత్తంగా పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. బాల, బాలికలు ప్రతి విషయాన్ని తల్లిదండ్రులతో తప్పక పంచుకోవాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో సమయం గడుపుతూ.. వారిని ప్రోత్సహించాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, వారి వ్యవహార శైలిని గుర్తించడం, స్వీయ రక్షణ, తెలియని వయసులో ప్రేమ, ఆకర్షణ, సోషల్ మీడియాలో నూతన పరిచయాలు, ఆన్‌లైన్ వేధింపులు, ప్రేమ పేరుతో వల వేసి చేసే ఆర్థిక, శారీరక, మానసికంగా ఇబ్బందులు

-మిగతా 2లో

## మండలానికో మినీ స్టేడియం
# ఏర్పాటు చేయండి



- గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించండి
- శాసనసభలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

విడవలూరు మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న మినీ స్టేడియం నిర్మాణాన్ని త్వరతగతిన పూర్తి చేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. శాసనసభ సమావేశాల సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 2014లో చంద్రబాబు నాయుడు పాలనలో మినీ స్టేడియం నిర్మాణం మొదలు పెట్టి 75 శాతం పనులు పూర్తయినా.. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పెండింగ్లో పడిందన్నారు. తీర ప్రాంత

-మిగతా 2లో

# ఉన్నత లక్ష్యాలతో.. బంగారు భవిష్యత్తుకు బాటలు




(మొదటి పేజీ తరువాయి)

మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. డ్రగ్స్ నియంత్రణ గురించి మాట్లాడుతూ.. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ ప్రపంచ మానవాళికి పెనుభూతంలా పరిణమించిన మాదక ద్రవ్యాలు గంజాయి, గుట్కా వినియోగం వలన యువత భవిష్యత్తులో ఏవిధంగా వారి జీవితాలు పాడవుతాయని తెలియజేసి, ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల జోలికెళ్ల రాదని సూచించారు. ప్రస్తుతం మనం చేస్తున్న పనులు భవిష్యత్‌లో తీవ్ర పరిణామాలు భరించాల్సి వస్తుంది. గంజాయికి బానిసైతే మానసిక స్థితి చాలా ప్రమాదకరంగా మారి నేర ప్రవృత్తి వైపు జీవితం మారిపోతుందని, మాదక ద్రవ్యాల వ్యసనానికి లోనైన వ్యక్తి జీవితం అంధకారంలోకి వెళ్తుందని, ఆ వ్యక్తి మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యుల జీవితాలు, వారి పిల్లల భవిష్యత్తు కూడా నాశనం అవుతుందన్నారు. గంజాయి లాంటి డ్రగ్స్ రవాణా చేసినా.. అమ్మినా.. సేవించినా.. కేసులు నమోదు చేయబడతాయని, ఒకసారి డ్రగ్ కేసుల్లో పట్టుబడితే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు పొందలేరని, పాస్ పోర్ట్, వీసాల వంటివి రావని హెచ్చరించారు. డ్రగ్స్ వినియోగిస్తే 6 నెలల నుండి ఒక సంవత్సరం వరకు, డ్రగ్స్‌ను కలిగి ఉన్నా.. లేదా అమ్మినా.. పది నుండి 20 సంవత్సరాలు, డ్రగ్స్ సంబంధిత నేరాలను ప్రోత్సహిస్తే 10 నుండి 20 సంవత్సరాలు వరకు జైలు శిక్ష, జరిమానా ఉంటుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాట్లాడుతూ.. హెల్మెట్ ధరించి ప్రయాణం చేస్తే సురక్షితమని, ఒక రక్షణ కవచంలాగా కాపాడుతుందని, ప్రతి ఒక్కరూ ప్రయాణం చేసేటప్పుడు బాధ్యతగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని సూచించారు. అందరూ తప్పక హెల్మెట్ ధరించాలన్నారు. తాగి వాహనాలు నడపడం, అతి వేగం వలన, మీతో పాటు ఎదుటి వారికీ ప్రమాదం జరుగుతుందని, మన ప్రవర్తన వలన ఇతరులకు ఇబ్బంది కలిగించే హక్కు మనకు లేదన్నారు. రోడ్డు ప్రమాదం జరిగితే భయపడకుండా బాధితుల్ని ఆసుపత్రికి తీసుకు వెళ్లాలని, జీవితాలను కాపాడాలన్నారు. సైబర్ నేరాల గురించి మాట్లాడుతూ.. ప్రజల అత్యాశ, భయాందోనలను ఆసరాగా చేసుకొని సీబీఐ, పోలీస్, ఈడి, కస్టమ్, ఏసీబీ, ఇతర శాఖల అధికారులకు వాయిస్/వీడియో కాల్ చేసి ముందుగానే సేకరించిన మీ వివరాలన్నీ చెప్పి భయపెట్టి చేసే మోసాలు, జాబ్ ఫ్రాడ్స్, మోసపూరిత లింకులు, ఓటీపీలు, సోషల్ మీడియా ద్వారా జరిగే ఇతర నేరాల గురించి అవగాహన కలిగి ఉండాలని తెలియపరిచారు. విద్యార్థులు సెల్‌ఫోన్లు అవసరం మేరకే వినియోగించాలని, ఫోన్లో అనవసరమైన/తెలియని వాటి జోలికి వెళ్ళరాదన్నారు. ఏదైనా అత్యవసర సమయంలో పోలీసు సహాయం పొందాలంటే అటువంటి సమయంలో డయల్ 112కు, సమీపంలోని పోలీస్ స్టేషన్ సిబ్బందిని నుండి సత్వర సహాయం అందుతుందని తెలిపారు. కార్యక్రమాలలో జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సౌజన్య, డీఎస్పీలు శ్రీనివాసరావు, శ్రీనివాస రెడ్డి, గట్టమనేని శ్రీనివాసరావు, రామారావు, సీఐలు రోశయ్య, సాంబశివరావు, శ్రీనివాసులు రెడ్డి, వెంకటేశ్వరరావు, వెంకట్ రెడ్డి, రామకృష్ణ, ఎస్ఐలు, ఆయా కళాశాల ప్రిన్సిపల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మండలానికో మినీ స్టేడియం ఏర్పాటు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

మత్స్యకార గ్రామాలలో యువతరానికి క్రీడలపై ఆసక్తి ఎక్కువని, వారికి సరైన శిక్షణ.. సౌకర్యాలు లేక క్రీడా రంగంలో రాణించలేకపోతున్నారన్నారు. యువత పెడదోవ పట్టకుండా ఉండాలంటే క్రీడారంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్న విషయాన్ని ఆమె శాసనసభలో ప్రస్తావించారు. గ్రామీణ ప్రాంత పాఠశాలలో క్రీడా పరికరాలు, వ్యాయామ ఉపాధ్యాయుల కొరత ఉందని, వీలైనంత త్వరగా ఆ సమస్యను అధిగమించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కోవూరు నియోజకవర్గంలో ప్రతి మండలంలో ఒక మినీ స్టేడియం నిర్మించేలా చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఫీజు రీఎంబర్స్‌మెంట్‌పై వివరణ ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

వర్తింపజేస్తున్నారా ? లేదా? అని ప్రశ్నించారు. మంత్రి సమాధానం చెబుతూ.. పాత బకాయిలు 3 వేల కోట్లు ఉన్నాయని, మూడు విడతలలో చెల్లిస్తామని తెలిపారు. పీజీ విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్ పరిశీలనలో ఉందని, వచ్చే సంవత్సరం నుంచి ప్రవేశపెడుతామన్నారు. ఈ సంవత్సరం నుంచి కళాశాలాల అకౌంట్‌లో ఫీజు రీఎంబర్స్‌మెంట్ వేస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ స్పందిస్తూ.. 2024-25 విద్యా సంవత్సరానికి కళాశాలలకు ఫీజును వేసే సందర్భంలో పూర్తి ఫీజు రీఎంబర్స్‌మెంట్‌ను వేస్తారా.. అడగగా, గత సంవత్సరం లాగానే ఫీజు రీఎంబర్స్‌మెంట్‌ను విడుదల చేస్తామని మంత్రి తెలిపారు.

# వైసీపీ వారినే కాదు.. టీడీపీ వారినీ అరెస్టు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు సోషల్ మీడియాలో నారా లోకేష్ ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన అనేక మంది అసభ్యకర పోస్టులు చేశారని, కానీ తాము ఏనాడు వారెవరిని అరెస్టు చేయలేదని, రాష్ట్రంలో రాజ్యాంగం అమలు కావడం లేదని, వైసీపీ వారికి ఒక న్యాయం.. టీడీపీ వారికి మరో న్యాయంలా ఉందన్నారు. వైసీపీ వారు పోస్టులు పెడితే వాటిని బూచిగా చూపించి అరెస్టులు చేస్తూ.. వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. అదే సమయంలో టీడీపీ వారు పోస్టులు చేస్తే మాత్రం ఎక్కడా వారిని అరెస్టు చేయడం లేదన్నారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేకపోతుందని, ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక పనులను ప్రశ్నిస్తే.. అరెస్టు చేసి వేధిస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడే టీడీపీ సోషల్ మీడియా వేదికగా పెట్టిన పోస్టులను ఆధారాలతో సహా నెల్లూరు నగరంలోని వేదాయపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, KUMARPAL JAIN S/o SHANTILAL (Old Name) bearing Passport No. M2368874 resident of D.No. 13-283,Devi Nivas, Kakarla Vari Street, Achari Street, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **KUMAR PAL S/o PANNALAL** (New Name).

**CHANGE OF NAME**

I, MOHAMMED INTHIYAZ (Old Name) resident of Door No. 21-505, Janda Street, Near Bondili Street, Nellore, SPSR Nellore Dt.(A.P), do hereby change my name as **MOHAMMED IMTIYAZ AHMED S/o MOHAMMED ASLAM** (New Name)

**CHANGE OF NAME**

I, AMITHA JAIN W/o RAHUL JAIN resident of D.No. 17-2-148, Flat No. 304, Oasis Apartment, Barkas Centre, Achari street, Nellore, SPSR Nellore Dt.(A.P). Parent of KIYAN JAIN declare that my son name has changed to **KIYAN JAIN S/o RAHUL JAIN** (New Name) Bearing Passport No. L8127474 from JAIN KIYAN RAHUL S/o RAHUL RAMESH JAIN (Old Name)

# మద్యం షాపు వద్దంటూ..

## నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజలు

**విలేకరిని దుర్భాషలాడుతున్న సిండికేట్ వ్యాపారి సురేంద్ర**



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలం కలిచేడు హరిజనవాడ కాలనీ ఇళ్ళకు దగ్గరలో పాతూరుకు వెళ్ళే మార్గంలో ఏర్పాటు చేసిన మద్యం షాపును అక్కడి తీసేయాలంటూ స్థానికులు నిరసన తెలిపారు. మీడియా కవరేజ్ చేయమని ఎస్డీఎన్ విలేకరి చింతలపల్లి రవీంద్రనాథ్ అక్కడకు వెళ్లాడు. అయితే ఆయన చొక్కాకు ఉన్న ఐడి కార్డు పట్టుకుని మీ ఊరుకి ఎంత దూరమో.. మా ఊరికి అంతే దూరం.. నీ అంతు చూస్తామంటూ.. బ్రాందీ సిండికేట్ వ్యాపారి సురేంద్ర బెదిరించారు. ఈ ఊరిలో ఉన్న ఇద్దరు విలేకరులు ఏం ఉద్ధరిస్తారో చూస్తామంటూ బెదిరింపు ధోరణితో మాట్లాడారు. బ్రాందీ షాపు సిండికేట్ నిర్వాహకులు అక్కడికి వెళ్ళిన విలేకరులతో పాటు ప్రజల పట్ల దురుసుగా మాట్లాడారు. అయినా వీడియో కవరేజ్ తీశారు. అక్కడి ప్రజలు మాకొద్దు ఈ బ్రాందీ షాపు అంటూ నిరసన వ్యక్తం చేశారు. బ్రాందీ షాపును ఇక్కడ పెట్టనివ్వమంటూ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అయ్యప్ప గుడిలో మండల పూజలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వేదయపాలెంలో వెలసిన వేదశాస్త్ర స్వామి అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వామి వారికి కేరళ సాంప్రదాయ కార్తీకమాస మండల పూజలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఉదయం పాలాభిషేకం మహాగణపతి హెూమం ఉష పూజ నవకాభిషేకం శ్రీవేలి ఉత్సవం సాయంత్రం మహా దీపారాధన భగవతి సేవా అత్తాళ్ళ పూజ శ్రీవేలీ ఉత్సవం పడి కర్పూరం హరివరాసనం కార్యక్రమాలు కేరళ తంత్రులచే ఘనంగా జరిగాయి. మండల పూజల ఉభయకర్తలుగా ఉడతా చక్రవర్తి నీరజదంపతులు దంప తులు మధ్యాహ్నం యశ్వంత్ రెడ్డి నైమి దంపతులు ఇందిరమ్మ భక్తులకు అన్నదానం ఉభయ కర్తలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు గూడల శేషగిరిరావు, కార్యదర్శి కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గడ్డం రత్నయ్య, కత్తి మోహన్‌రావు, పావల ప్రసాదు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## డ్రగ్‌పై అవగాహన కార్యక్రమం

**దగదర్తి, మేజర్‌న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం దగదర్తి ఎస్ఐ జంపాని కుమార్ ఆధ్వర్యంలో డ్రగ్ రహిత ఆంధ్రప్రదేశ్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. డ్రగ్స్ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ ప్రపంచ మానవాళికి పెనుభూతంలా పరిణమించిన మాదక ద్రవ్యాలు, గంజాయి, గుట్కా వినియోగం వలన యువత భవిష్యత్తులో ఏవిధంగా వారి జీవితాలు పాడవుతాయని, ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల జోలికెళ్ల రాదని, ప్రస్తుతం మనం చేస్తున్న పనులు భవిష్యత్ లో తీవ్ర పరిణామాలు భరించాల్సి వస్తుందని, మత్తు పదార్థాలకు బానిసైతే మానసిక స్థితి చాలా ప్రమాదకరంగా మారి నేర ప్రవృత్తి వైపు జీవితం మారిపోతుందని తెలిపారు. గంజాయి లాంటి డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలను రవాణా చేసినా, అమ్మినా, సేవిం చినా కేసులు నమోదు చేయబడతాయని, ఒకసారి డ్రగ్ కేసుల్లో పట్టుబడితే భవిష్యత్తులో ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు పొందలేరని, పాస్‌పోర్ట్, వీసాల వంటివి రావని హెచ్చరించారు. డ్రగ్స్ వినియోగిస్తే 6 నెలల నుండి ఒక సంవత్సరం వరకు, డ్రగ్స్‌ను కలిగి ఉన్నా లేదా అమ్మినా 10 నుండి 20 ఏళ్లు, డ్రగ్స్ సంబంధిత నేరాలను ప్రోత్సహిస్తే 10 నుండి 20 ఏళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఆధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాద్యక ద్రవ్యాలు, ఈవ్ టీచింగ్, సైబర్ క్రైమ్‌పై విజ్ఞాన్

## జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమ వుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని పొదలకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణం లోని విజ్ఞాన్ జూనియర్ కాలేజీలో మాదకద్రవ్యాల నివారణ, ఈవ్ టీచింగ్– ర్యాగింగ్, సైబర్ క్రైమ్, మోటార్ వెహికిల్ చట్టం, సీసీ కెమెరాల ఏర్పాటుపై పొదలకూరు ఎస్ఐ హనీఫ్‌తో కలిసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శివరామకృష్ణ రెడ్డి, ఎస్ఐ హనీఫ్ మాట్లాడుతూ గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామని 112 లేదా సమీపంలో పోలీస్ వారికి తెలియజేయాలని సూచించారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ అనేవి నేరమని, ఎవరైనా తోటి విద్యార్థులపై ర్యాగింగ్‌కు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలుంటాయని భవిష్యత్తు కోల్పోతారని తెలిపారు. సమస్యలు ఎదురైనప్పుడు యువత ధైర్యంతో ఎదుర్కోవాలే తప్ప ఆత్మహత్య అనేది సమస్యలకు పరిష్కారం కాదన్నారు. కళాశాలలు గుడులు ప్రధాన కోడల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే మంచిది అన్నారు. గ్రామాల్లో ప్రవేశ ద్వారం, ఆలయాల వద్ద గ్రామానికి వెలుపలకు వెళ్లే మార్గంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే నేరాలను నియంత్రించవచ్చునన్నారు. అలాగే మోటార్ వెహికల్ చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సోషల్ మీడియా వేధింపుల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అనవసర లింకులు షేర్ చేయకూడదని, తెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్, లోన్ యాప్‌లు, ఇన్వెస్ట్మెంట్లు, ఏపీకే ఫైల్స్, బెట్టింగ్ యాప్స్ లాంటి వాటితో మోసపోకూడదని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జీఎన్ రెడ్డి, అకడమిక్ డీన్ చల్లా వెంకటకృష్ణ, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ అన్నం సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, నెల్లూరు రూరల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ పొట్టి సుధాకర్, కన్యకా పరమేశ్వరి ఆలయ చైర్మన్ ఆదూరు సుబ్బులు సభ్యులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# సచివాలయాలనను సందర్శించిన ఎంపీడీఓ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.ఐజాక్ ప్రవీణ్ శుక్రవారం వెన్నవాడ, బోయల చిరువెళ్ళ గ్రామ సచివా లయాలను సందర్శించారు. సిబ్బంది బయోమెట్రిక్ హాజరు వివరాలను పరిశీలించారు. ఈనెల నుండి బయోమెట్రిక్ హాజరును జీతాలకు లింక్ చేసి నందువలన అందరూ సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా బయో మెట్రిక్ హాజరు నమోదు చేయాలని సూచించారు. ఈ విషయమై నిర్లక్ష్యం వహించిన వారి జీతాలలో కోత విధించడం జరుగుతుందని తెలిపారు. డీడీఓలుగా వున్న పంచాయతీ కార్యదర్శులు ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రెండు సచివాలయాల పరిధిలోని హౌసింగ్ జియో టాగింగ్ ఎంతవరకు పూర్తయినది పరిశీలించి, 60 శాతం జియో టాగింగ్ పూర్తయినదని మిగిలిన ఇండ్లలో కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం వెన్నవాడ, బోయలు చిరువెళ్ల గ్రామాలలో వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశీలించారు. గ్రామాలలో ఇంకను వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకొనవలసిన వారు తమ రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ వివరాలను సచివాలయంలో అందజేసి అనుమతి మంజూరైన పిదప టాయిలెట్లను నిర్మించుకొను టకు అవకాశం ఉన్నది కావున ఇంకనూ వ్యక్తిగత మరుగుదొడ్లు లేని వారు ఈ అవకాశమును ఉపయోగించుకొని టాయిలెట్లు పూర్తిచేసుకొనవలసినదిగా ఎంపీడీవో తెలియజేశారు. పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య, చిరువెళ్ళ పంచాయతీ కార్యదర్శి కార్తీక్, స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ బ్రహ్మయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# యూటీఎఫ్ యూనియన్ స్వర్ణోత్సవ మహాసభ సమావేశం

**చేజర్ల, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపా ధ్యాయ ఫెడరేషన్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయి స్వర్ణోత్సవ సంబరాలు జరుపుకుంటున్న సందర్భంగా శుక్రవారం చేజర్ల మండల యూటీ ఎఫ్ యూనియన్ ఉపాధ్యాయులు చేజర్లలోని యూటీఎఫ్ కార్యాలయంలో స్వర్ణోత్సవ మహాసభ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన చేజర్ల మండల యూటీఎఫ్ అధ్యక్షులు ఆర్.వెంకట కృష్ణారెడ్డి చేజర్ల మండల యూటీఎఫ్ యూని యన్ పనితీరు గురించి వివరించారు. ఈ సమా వేశంలో యూటీఎఫ్ ఆవిర్భావం నుంచి ప్రస్తుతం వరకు యూనియన్ కోసం కృషి చేసిన నాయకుల సేవలను కొనియాడారు. ఈ 50 సంవత్సరాలలో ఉపాధ్యాయుల హక్కుల కోసం, సంక్షేమం కోసం యూటీఎఫ్ చేసిన వివిధ కార్యక్రమాల గురించి, పోరాటాల గురించి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి చలపతి చర్మ సవివరంగా వివరించారు. మండలంలో జరిగినటువంటి వివిధ కార్యక్రమాల గురించి జిల్లా కార్యదర్శి ఎం.రవిబాబు తన సందేశంలో తెలియజేశారు. మండల ప్రధాన కార్యదర్శి నాగినేని రమణయ్య మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు అవసరమైన సేవలను అందించుటలో యూనియన్ ఎల్లప్పుడు కృషి చేస్తుంటుందని చెప్పారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎ.సుబ్బరత్నం మాట్లాడుతూ.. యూటీఎఫ్ ఆవిర్భావ నుండి నేటి వరకు చేజర్ల మండలంలో యూటీఎఫ్‌ను అగ్ర భాగాన నిలపడం కోసం ఎంతోమంది కృషి చేశారని తెలియజేశారు. ఈ మహాసభ సమావేశంలో చేజర్ల మండలంలో యూనియన్ అభివృద్ధి కోసం కృషి చేసినటువంటి రిటైర్డ్ ఉపాధ్యాయులు ఏ సుబ్బరత్నం, శ్రీనివాసులు, మాల కొండయ్య, షేక్ మస్తాన్, లక్ష్మయ్యలను యూటీఎఫ్ నాయకత్వం ఘనంగా సన్మానించారు.

# 24 డిమాండ్లపై ధర్నాకు తరలిరండి

## వ్యవసాయ కార్మిక సంఘం రైతులకు ఆహ్వానం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** 24 డిమాండ్లపై రైతుల పక్షాన జరిగే ధర్నాకు రైతులు తరలి రావాలని వ్యవసాయ కార్మిక సంఘం రైతులకు విజ్ఞప్తి చేసింది. సంయుక్త కిసాన్ మోర్చా, కింద కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన నెల్లూరు జిల్లా జరిగే ధర్నాను జయ ప్రదం చేయాలంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక నోటీసు అనే నినాదంతో ముద్రించిన కరపత్రాలను వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు శుక్రవారం గ్రామీణ ప్రాంతాల్లో పంపిణీ చేశారు. రైతులకు ఈ కరపత్రాలు ఇచ్చి డిమాండ్ల గురించి తెలియజేశారు. ఏపీ రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక, రైతు కూలీ, కార్మిక, గిరిజన, వృత్తి సామాజిక, మహిళా సంఘాల సమన్వయ సమితి సంయుక్తంగా పాల్గొంటుందని నాయకులు తెలియజేశారు. పై తేదీన ఉదయం 10 గంటలకు గాంధీ బొమ్మ సెంటర్ నుండి సంఘాలు ర్యాలీగా బయలుదేరి రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని వ్యవసాయ కార్మిక సంఘం రైతులకు వివరించారు.

## డ్రాయింగ్‌లో విద్యార్థుల ప్రతిభ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని ఠాగూర్ పాఠశాలలో నిర్వహించిన డ్రాయింగ్ పోటీలలో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు ప్రథమ స్థానం ఎస్.విజయ్ కుమార్ ద్వితీయ స్థానం సోమల సంజీవని తృతీయ స్థానం వి.సాయి మహిత్‌లు సాధించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ వెంకటరమణారెడ్డి డైరెక్టర్ కె.దొరస్వామి రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

### ఎక్సైజ్ ఎస్ఐ శ్రీధర్ హెచ్చరిక



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** అక్రమంగా మద్యంను విక్రయిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని వన్ టౌన్ ఎక్సైజ్ ఎస్ఐ శ్రీధర్ హెచ్చరించారు. శుక్రవారం తనిఖీలలో భాగంగా వీఆర్‌సీ సెంటర్‌లోని బస్ స్టాప్ వద్ద అక్రమంగా మద్యం అమ్ముతున్న బట్ట శ్రీనివాసులు అను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి 9మద్యం సీసాలను స్వాదీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో కానిస్టేబుల్ క్రిష్ణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి జన్మదిన వేడుకలు



**కలువాయి, మేజర్‌న్యూస్ :** విద్యార్థులతో కలిపి జన్మదిన వేడుకలు కలు వాయి మాజీ సర్పంచ్ ఇందిర ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని గిరిజన కాలనీ నందు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రఘురామి రెడ్డి యువత ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ చల్లా ఇందిర పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. చిన్నారుల ఆనంద కేరింతల మధ్య కేక్ కట్ చేసి పిల్లలకు స్కూల్లో అవసరమగు వస్తువులను వారి చేతుల మీద అందించడం జరిగింది. తర్వాత పర్యావరణ రక్షణ కోసం స్కూల్ ప్రాంగణం నందు మొక్కలు నాటడం జరిగింది. కార్యక్రమంలో పెంచలకోన మాజీ ట్రస్ట్ బోర్డ్ నెంబర్ చల్ల రఘురాం రెడ్డి గిరిజన విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలలో కార్తీక మాస వనభోజనాలు



**పొదలకూరు, మేజర్ న్యూస్ :** పట్టణంలోని అమరావతి పాఠశాల లో కార్తీకమాస (సహ పంక్తి) వనభోజనాలు కార్యక్రమం నిర్వహిం చారు. లింగాకృతిలో దీపాలను వెలిగించారు. అనంతరం శివునికి పూజలు నిర్వహించిన అనంతరం అందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. పాఠశాల ఆవరణం అంతా శివనామస్మరణతో మారుమ్రోగింది. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేశారు. అయ్యప్ప స్వాములకి, గోవింద స్వాములకి ప్రత్యేకంగా భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భముగా కరెస్పాండంట్ కె.సురేష్ మాట్లాడుతూ ఈ సహపంక్తి కార్తీక వనభోజనాలు వల్ల విద్యార్థులలో సంస్కృతి, సాంప్రదాయాలు, ఆద్యాత్మిక చింతనతో పాటు సమైక్యత, పరస్పర సహకారం అలవడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రైస్తవుల సంక్షేమమే సీఎం చంద్రబాబు ధ్యేయం

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వంలో క్రైస్తవ ముఖ్యమంత్రిగా ఉండి క్రైస్తవులకు ఐదు సంవత్సరాలగా చేయని సంక్షేమాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు క్రైస్తవేతరులు అయినప్పటికీ ఐదు నెలలలోనే క్రైస్తవులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని రాష్ట్ర టీడీపీ క్రిస్టియన్ సెల్ ఉపాధ్యక్షుడు తెలిపారు. శుక్రవారం స్థానికంగా జరిగిన విలేకరుల సమావేశం మాట్లాడుతూ.. ప్రధానంగా నిన్నటి దినాన క్రైస్తవ వివాహ రిజిస్ట్రేషన్ విషయంలో పాస్టర్లకు రెన్యువల్ 3 సంవత్సరాల నుండి పది సంవత్సరాలకు పొడిగించినట్లు తెలిపారు. దీని విషయంలో ఆంధ్రప్రదేశ్‌లోని పాస్టర్లు అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు అదేవిధంగా క్రైస్తవ భవనం కొరకు గతంలో 10కోట్ల రూపాయలతో భవనం కట్టించారని పేర్కొన్నారు. 10శాతం పనులు మిగిలినప్పటికీ గత ప్రభుత్వం ఐదేళ్లలో ఎటువంటి నిధులు కేటాయించలేదని, ఈ ఐదు నెలల లోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరిన్ని నిధులు సంపూర్తి చేయుటకు కేటాయించినట్లు చెప్పారు. అదేవిధంగా అన్యాక్రాంతం అవుతున్న క్రైస్తవ మిషనరీ ఆస్తులను కాపాడుటకు పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. అదేవిధంగా క్రైస్తవ స్మశాన వాటిక మండల స్థాయి నుండి స్థలాలు కేటాయించాలని అధికారులను సూచించారు. ఇటీవల బడ్జెట్లో 151 కోట్లు విడుదల చేయడం, పాస్టర్‌ల గౌరవ వేతనం కొరకు 29.49 కోట్లు కేటాయించడం పట్ల క్రైస్తవ సమాజంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు



హర్షం వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలతో క్రైస్తవులకు మేలుచేయనున్నారు. ఈ సందర్భంగా క్రైస్తవుల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

# జొన్న, నిమ్మ పంటలను సందర్శించిన శాస్త్రవేత్తలు



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు సమన్వయకర్త డాక్టర్ జి.లలిత శివజ్యోతి గారి ఆద్వర్యంలో ఆత్మకూరు పీడీ శివన్నారాయన శాస్త్రవేత్తల బృందం చేజర్ల మండల పరిదిలోని కందాపురం, నాగులవెల్లటూరు గ్రామాలలో జొన్న, నిమ్మ పంటలను సందర్శించారు. డ్రోన్ ఉపయోగించి మందులను పిచికారి చేయడం ద్వారా సమయాన్ని, ఖర్చు తగ్గించుకోవచ్చు అని ఆత్మకూరు పిడి శివన్నారాయన తెలిపారు. నాగులవెల్లటూరు గ్రామంలో నంద్యాల తెల్ల జొన్న-5 అనే జొన్న రకం దాదాపుగా 150 ఎకరాల్లో సాగుచేస్తున్నారని. నంద్యాల తెల్ల జొన్న-5 పొట్టి జొన్న రకమని. ఎకరాకు సుమారు 18-20 క్వింటాళ్ళ దిగుబడినిస్తుందని, దాదాపు 95-100 రోజులకు కోతకు వస్తుందని. బెట్టను తట్టుకుంటుందని, గింజ, చొప్ప నాణ్యంగా ఉంటుందని. ఇది మన నెల్లూరు జిల్లాకు అనువైన జొన్న రకమని అని శాస్త్రవేత్త డాక్టర్ కె.కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. కలుపు నివారణ కొరకు పంట వేసిన 20-25 రోజులకు 2, 4-డి డైమెథైల్ అమైన్ సాల్ట్ 58శాతం ఎస్ఎల్ అనే కలుపు మందును 200 లీటర్ల నీటిలో 400 మీ. లీ. కలిపి పిచికారి చేయాలని ఆయన తెలిపారు. ప్రస్తుతం జొన్న 20-30 రోజుల దశలో ఉండి దీనికి కత్తెర పురుగు ఆశించడం జరిగిందని దీని నివారణకు అజాడిరక్టిన్ 1500 పీపీఎం ఒక ఎకరాకు 1000 మి.లీ. పిచికారి చేయాలని. మరియు 7 రోజుల తరువాత స్పైనోసాడ్ ఒక ఎకరాకు 60 మి.లీ. మందు ద్రావణాన్ని 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని శాస్త్రవేత్త డాక్టర్ డి.విజయ్ కుమార్ నాయక్ తెలిపారు. డ్రోన్ ఉపయోగించి మందు పిచికారి చేసినప్పుడు సిఫారసు చేసిన మందులో 75 శాతం మందు ద్రావణాన్ని వాడాలని తెలియజేశారు. అదేవిధంగా నిమ్మలో పుట్టగొడుగులు తెగులు గమనించడం జరిగిందని దీని నివారణకు తెగులు సోకిన బెరడు గోకి బోర్డో మిశ్రమం పూయాలని మరియు ఒక లీటరు నీటికి 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ కలుపుకొని ఒక్కో చెట్టుకి సుమారు 20 లీటర్ల మందు ద్రావణాన్ని వేర్లు తడిచేటట్టు పోయాలని ఆయన వివరించారు.

# ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కొడవలూరు, మేజర్‌న్యూస్ :** చంద్రశేఖరపురం గిరిజన గురుకుల పాఠశాలలో ఎన్‌టీఎఫ్ ఎన్‌టీఎఫ్ ఆధ్వర్యంలో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మేడం జన్మదిన వేడుకలు నిర్వహించారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి జన్మదిన వేడుకలను ఈరోజు కొడవలూరు చంద్రశేఖరపురం గిరిజన గురుకుల పాఠశాలలో ఘనంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలు, పదవ తరగతి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు 250 పరీక్ష ప్యాడ్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పులి చెంచయ్య మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎవరికి ఏ సహాయం కావాలన్నా అందుబాటులో ఉంటూ పేద ప్రజల కోసం నిత్యం పరితపించే ఎమ్మెల్యేగా తక్కువ కాలంలో పేరు సంపాదించారని కొనియాడారు. ముఖ్యంగా కోవూరు నియోజకవర్గంలో గిరిజనులు ఎక్కువ శాతం ఉన్నారు. వారి క్షేమం కోసం వారి అభివృద్ధి కోసం వారిలో చైతన్యం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం నాయకులు జెట్టి మదన్‌రెడ్డి, జెట్టి గోపిరెడ్డి, దారపునేని శ్రీనివాసులు



నాయుడు, తిరుమల అశోక్ రెడ్డి, అలాగే నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా చైర్మన్ దాసరి పోలయ్య ప్రధాన కార్యదర్శి కొమరగిరి దయాకర్ కోశాధికారి యాకసరి లోక్‌సాయి, బాపట్ల శ్రీనివాసులు కళాశాల ప్రిన్సిపాల్ విష్ణు ప్రియ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్ పై విద్యార్థులకు అవగాహన



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం బిట్రగుంట జూనియర్ కళాశాలలో శుక్రవారం కావలి రూరల్ సీఐ పాపారావు బిట్రగుంట ఎస్ఐ బోజ్య నాయక్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు డ్రగ్ (మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలు)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. డ్రగ్ అంటే మరణం అని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ ప్రపంచ మానవాళికి పెనుభూతంలా పరిణమించిన మాదక ద్రవ్యాలు, గంజాయి, గుట్కా వినియోగం వలన యువత భవిష్యత్తులో ఏవిధంగా వారి జీవితాలు పాడవుతాయని తెలియజేసి, ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యార్థులు మాదక ద్రవ్యాల జోలికెళ్ల రాదని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన సమస్యలపై కలెక్టర్‌తో ముఖాముఖి



**కొడవలూరు, మేజర్‌న్యూస్ :** కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం పీఎస్ఆర్ కళ్యాణమండపం నందు ఏఆర్‌డీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గిరిజనుల సమస్యలపై జిల్లా కలెక్టర్ వారితో ముఖాముఖి సమావేశం నిర్వహించారని ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ మాట్లాడుతూ.. విడవలూరు మండలం గిరిజన కాలనీలను కొడవలూరు మండలంలోని వినాయక గిరిజన కాలనీ సందర్శించడం జరిగిందని అక్కడ ఉన్నటువంటి గిరిజనులను సమస్యలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్ గిరిజనులకు గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వంద రోజులు పని కల్పిస్తామని గిరిజనులకు ఆధార్ కార్డులు ప్రభుత్వ పథకాలు అందేటట్లు చూస్తామని తెలియజేశారు. గిరిజనులు వారి వారి సమస్యలను కలెక్టర్‌కి విన్నవించుకున్నారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు కోవూరు నియోజకవర్గంలోని గిరిజనులు పాల్గొన్నారు.

# ఆస్తిలో భాగం ఇస్తామన్న రాకుండా మనవరాలు ఇబ్బందులకు గురిచేస్తుంది



**కోవూరు, మేజర్‌న్యూస్ :** ఆస్తిలో భాగం ఇచ్చి న్యాయం చేస్తానని చెప్పినా రాకుండా తన మనవరాలు ఇబ్బందులకు గురి చేసిందని ఓ తల్లి ఆవేదన వ్యక్తం చేసింది. కోవూరు మండలం పోతిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన షేక్ రెహనాబి శుక్రవారం కోవూరు తాలూకా ప్రాంగణంలో విలేకరుల సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తనకు నలుగురు కుమారులు కూతురని వారికి అందరికీ ఆస్తులు పంపకం చేయడం జరిగిందని, నా పెద్ద కుమారుడు అయిన ఖాదర్బాషా కుమార్తె సల్మా ఆస్తి ఇవ్వలేదని కోర్టుల చుట్టూ పోలీస్ స్టేషన్లో చుట్టూ తిరుగుతూ మమ్మల్ని తన కుమారుడిని ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. వృద్ధాప్యంలో ఉన్న తనకు ఆరోగ్యం బాగా లేక ఇబ్బందులు పడుతుంటే తనను మనవరాలు అయిన సల్మా కూడా ఈ విధంగా చేయడం చాలా బాధిస్తుందనీ అన్నారు. ఆ అమ్మాయికి రావలసినటువంటి భాగం ఏదైతే ఉందో దానిని సంపూర్ణంగా చెల్లిస్తామని చెప్పినా కూడా ఈ కోర్టులకి తిరుగుతూ మీడియాకి తప్పుగా చెప్తూ తమ ప్రతిష్టకు భంగం కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ అమ్మాయికి సంబంధించిన వారిని తీసుకుని వస్తే వాళ్ళ ఆస్తిని వాళ్ళకి అప్పగిస్తామన్నారు.

# పురుగు మందుల దుకాణాలను తనిఖీ



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలంలోని పురుగు మందులు ఎరువులు విత్తనాల దుకాణాలను ఇంటర్నల్ స్క్వాడ్ అధికారులు కందుకూరు వ్యవసాయ సహాయక సంచాలకులు పి.అనసూయ, కావలి బోగోలు మండల వ్యవసాయ శాఖ అధికారులు ఏ.లలిత, ఎస్.విజయలక్ష్మి తనిఖీలు నిర్వహించారు. స్టాకు సంబంధించిన రికార్డులను ఇన్వాయిస్ బిల్లులను పరిశీలించారు. స్టాక్ రిపోర్ట్‌కి గ్రౌండ్ బ్యాలెన్స్‌కి తేడా ఉందని 15,27,700 విలువ గల ఎరువులను అమ్మకాలను నిలిపివేసినట్లు తెలిపారు. రైతులకు పురుగు మందులను ఎరువులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని సూచించారు.

# వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పుట్టినరోజు వేడుకలు

## మంది పాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి

**కొడవలూరు, మేజర్‌న్యూస్ :** కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం గ్రామంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మందిపాటి ప్రవీణ్ కుమార్‌రెడ్డి కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కొడవలూరు మండలం నాయకులతో కలిసి వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని నార్త్ రాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తదనంతరం కేక్ కట్ చేసి పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేయడం 1000 మందికి అన్నదానం రాజుపాలెంలో ఉన్నటువంటి హాస్పిటల్‌లో ఉన్న రోగులకు పండ్లు బ్రెడ్‌లు పంచడం చాలా సంతోషదాయకంగా ఉందని ఎమ్మెల్యే ఇదేవిధంగా ఎన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎమ్మెల్యే మీద నాయకులు కార్యకర్తలు ప్రజల మీద ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నామని తెలియజేశారు ఈ



కార్యక్రమంలో మందిపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి పోసిం దిలీప్ కుమార్ రెడ్డి పాటూరి రమేష్ బాబు ఇరువురు యోగానంద రెడ్డి కరకటి మల్లికార్జున బాబి మయూరి సిద్ధార్థ కాటంరెడ్డి అమరేందర్ రెడ్డి గరికిపాటి రాజేంద్ర చెక్క మధన్ మాగుంట సతీష్ రెడ్డి  కోడూరు విజయకుమార్ రెడ్డి దేగ దయాకర్ రెడ్డి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి జన్మదిన వేడుకలు



**కోవూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు మండలం బజాజ్ సెంటర్ నందు హైటెక్ జిమ్, సిరిమొబైల్స్ అధినేత ప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జన్మదిన వేడుకలను కేక్‌కట్ చేసి, పండ్లు పంచిపెట్టి ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి ఆధ్వర్యంలో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జన్మదిన సందర్భంగా ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం కోవూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు, బ్రెడ్లు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ.. కోవూరు ఎమ్మెల్యే అయినటువంటి పేద ప్రజల ఆరాధ్య దైవం ప్రశాంతిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ అదేవిధంగా ఆమెకు భగవంతుడు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు అందించాలని భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జెట్టి రాజగోపాల్ రెడ్డి, జెట్టి మదన్ రెడ్డి, గాది రాజు అశోక్, నాటకరాని వెంకట్, చెరుకూరి మహేష్, బాల్ రవి, మురళి, కోవూరు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటి పన్నుల బారాలపై కమిషనర్‌ను కలిసిన సీపీఎం

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ఇంటి పన్నులు, కొళాయి పన్నుల ముదింపు పేరుతో నెల్లూరు నగర ప్రజలపై భారీగా మోపునున్న భారాలను వ్యతిరేకిస్తూ, బకాయిలు తక్షణమే చెల్లించకపోతే మంచినీళ్లు, కరెంటు కట్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న కార్పొరేషన్ అధికారుల తీరును ఆపాలని సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సూర్య తేజాని కలిసి అర్జీని సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర్ కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ.. నెల్లూరు నగరపాలక సంస్థలో పన్నుల రెగ్యులైజేషన్ పేరుతో ఇంటి పన్నులు కొళాయి పనులు భారీగా పెంచే చర్యలను తక్షణమే ఆపాలని తెలియజేశారు. పన్నుల బకాయిలను బలవంతంగా వసూలు చేయడం తగదని, ఇంటి పన్ను కట్టకపోతే కరెంట్ కట్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రిజిస్ట్రేషన్ పట్టాలు లేకుండా రిజిస్ట్రేషన్ విలువ ప్రకారం పన్నులు ఎలా విధిస్తారు అన్నారు. ప్రజా సంక్షేమ కన్నా ఖజానా నింపడమే లక్ష్యంగా చూడడం విచారకరమని, కార్పొరేషన్ ఆదాయం పెరగాలంటే అనేక మార్గాలు ఉన్నాయని, సామాన్య మధ్య తరగతి ప్రజలపై భారాలు వేయడమే మార్గం కాదని సూచించారు.



కార్పొరేటర్లు సైతం మౌనం వహించడం విచారకరమని, అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని తెలియజేశారు. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న వారి ప్రతి కొళాయిని ఉచితంగా క్రమబద్ధీకరించాలని మిగతా కొళాయిలను తక్కువ మొత్తాలకు రెగ్యులరైజ్ చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రజలపై అధిక బారాల మోపడం బలవంతపు వసూలు చేయడం ఆపకపోతే ఆందోళన చేపడుతామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగేశ్వరరావు, శ్రీనివాసులు, ఏమేలు, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌పై ఆదర్శ పాఠశాలల్లోని విద్యార్థులకు అవగాహన సదస్సు

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని నందవరం ఆదర్శ పాఠశాలల్లోని ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుక్రవారం యూత్ ఆర్గనైజేషన్, పోలీస్ శాఖ అధికారులు డ్రగ్స్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని యువత డ్రగ్స్కు అలవాటు పడి చెడుదోవ పడుతుందని, వాటికి దూరంగా ఉండే విధంగా విద్యతోపాటు పలు క్రీడలు అలవాటు చేసుకోవాలన్నారు. అందుకు సంబంధించి యువతకు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యను అభ్యసించే ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు పలు




సూచనలు సలహాలు ఇస్తూ ఉండాలన్నారు. ఈ డ్రగ్స్ మాఫియా పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి కట్టడి చేస్తుందని వివరించారు. డ్రగ్ అబ్యూస్ మీద అవగాహన ప్రోగ్రామ్‌ను నేషనల్ యూత్ ఆర్గనైజేషన్, ప్రెసిడెంట్ మహేందర్ రెడ్డి, చీఫ్ గెస్ట్ ఆత్మకూరు సిఐ గంగాధర్, మర్రిపాడు ఎస్ఐ శ్రీనివాసులు, విద్యా కమిటీ చైర్మన్ ఏలూరు రమేష్ కళాశాల ప్రిన్సిపాల్ పి.లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు ఇంటర్మీడియట్ విద్యార్థులకు డ్రగ్స్ గురించి అవగాహన కలిగించారు.

## నందవరంలో గంధ మహోత్సవ వేడుకలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలం నందవరం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ హజరత్ సయ్యద్ అలీముల్లాషా ఖాదరి  స్వామి 65వ గంధ మహోత్సవం వేడుకలను గురువారం రాత్రి ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. అనంతరం గంధాన్ని పిఠాధిపతులు గురువర్యులు సయ్యద్ అజీజుల్లాషా ఖాదరి ఇంటి నుండి ఫకీరు మేళతాల నడుమ ఊరేగింపుగా సాగి తిరిగి దర్గా వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, గంధ ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గురువర్యులు సయ్యద్ అజీజుల్లాషా ఖాదరి, సయ్యద్ మునవ్వర్ బహ, సయ్యద్ బహరుల్‌ఉమమ్, సయ్యద్ ఖైరుల్లాషా, సయ్యద్ సాని అలీముల్లాషా, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాలు



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** చేజర్ల మండలంలోని ఆదురుపల్లిలో ఉన్న డాక్టర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. ఈనెల 14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు లైబ్రరీ శ్యామకుమారి తెలిపారు. విద్యార్థులకు వివిధ అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శైలజ, వైస్ ప్రిన్సిపాల్ నాగ లలిత, లైబ్రేరియన్ శ్యామ కుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాహుకాల పూజ కోలాహలంగా కోలాటం





**నెల్లూరు కల్చరల్, మేజర్ న్యూస్ :** శుక్రవార పూజతో సకలసంపదలు చేకూరుతాయి. శుక్రవారం పూజ అన్నీ కార్యాల్లో విజయం సంపాదించి పెడుతుంది. ఆదిశక్తిని ఆరాధించడం, దేవాలయంలో పూజ చేయడం విశేష ఫలితాలను ఇస్తుంది. ముఖ్యంగా దుర్గా దేవికి శుక్రవారం రాహు కాలంలో దీపం వెలిగించడం ద్వారా సర్వాభీష్టాలు చేకూరుతాయి. శుక్రవారం రాహు కాలంలో దుర్గాదేవికి పసుపు, పుష్పాలు, కుంకుమ, తమలపాకులు, మాంగల్యం సమర్పించాలి. కనీసం నెలకు ఒకసారి ఈ వ్రతం చేయడం మంచిదని ఆధ్యాత్మిక పండితులు అంటున్నారు. నెల్లూరులోని శ్రీ రాజరాజేశ్వరీదేవి అమ్మవారి ఆలయం లో భక్తులు రాహుకాల పూజకి భారీగా తరలివచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని పొద్దున రాహుకాల పూజలో పాల్గొన్నారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు కోలాటం నిర్వహించినారు.

# ఓ పండగలా ప్రశాంతి రెడ్డి వేమిరెడ్డి జన్మదిన వేడుకలు



బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ : కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జన్మదిన వేడుకలు బుచ్చిరెడ్డిపాలెం మండలంలో ఘనంగా జరిగాయి. టౌన్ అధ్యక్షులు ఎం.వి శేషయ్య స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసిన సంబరాలు చేశారు. అనంతరం రేబాల గ్రామంలో చింత శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తాసిల్దార్ అంబటి వెంకటేశ్వర్లు, కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులు హాజరై కేక్ కట్ చేశారు, అనంతరం పందుల పెంపకదారులకు దుప్పట్లు పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ నేడు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జన్మదిన వేడుకలు చింత శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరగడం సంతోషంగా ఉందన్నారు. పందుల పెంపకదారులకు ఆయన ఆశ్రయమిచ్చి వారికి దుప్పట్లు పంపిణీ చేయడంతో పాటు అన్నదానం చేయడం ఇందులో తాము కూడా భాగస్తులు కావడం సంతోషదాయకమన్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి పందుల పెంపకదారుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. వారికి త్వరలోనే నివాసాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బత్తల హరికృష్ణ, శివరామ కృష్ణారెడ్డి, నెల్లూరు ప్రభాకర్ రెడ్డి అనేకమంది టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుండెపోటుతో జర్మనీలో ఉదయగిరి యువకుడి మృతి



● కన్నీటి పర్యాంతమవుతున్న తల్లిదండ్రులు ● ఫోన్లో పరామర్శించిన ఎమ్మెల్యే కాకర్ల

ఉదయగిరి, మేజర్‌న్యూస్ : ఉదయగిరి పట్టణం బీసీ కాలనీకి చెందిన సూర రామకృష్ణారెడ్డి, నారాయణమ్మలు బార్యాభర్తలు. రామకృష్ణారెడ్డి తపాలా శాఖలో ఉద్యోగం చేస్తుండగా, నారాయణమ్మ ఆర్టీసీ కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. వారికి సూర ఉపేంద్ర రెడ్డి(29), లక్ష్మీభవాని ఇద్దరు పిల్లలు కలరు. ఉపేంద్రరెడ్డి గత నాలుగేళ్లుగా జర్మనీలోని మదన్వేగ్లో ఉంటూ ఎంఎస్సీ చదువుతున్నాడు. రెండేళ్ల క్రితం ఉదయగిరికి వచ్చి తిరిగి జర్మనీ వెళ్లిపోయాడు. ఇటీవల విద్యాభ్యాసం పూర్తి కావడంతో అక్కడే బ్రౌన్వేగ్‌లో గల హక్సవేగన్ కార్ల కంపెనీలో పని చేస్తున్నాడు. ఉపేంద్రరెడ్డి ప్రతిరోజూ 11 గంటలకు తల్లిదండ్రులకు ఫోన్ చేసి మాట్లాడేవాడు. అయితే గురువారం ఫోన్ చేయక పోవడం, తల్లి నారాయణమ్మ ఎన్నిసార్లు ఫోన్ చేసినా తీయక పోవడంతో వారు ఆందోళనకు గురయ్యారు. వెంటనే రాత్రి 8గంటలకు అమెరికాలో చదువుకుంటున్న తమ కుమార్తె లక్ష్మీభవానికి ఫోన్ చేసి అన్నయ్య ఫోన్ లిఫ్ట్ చేయడంలేదని తెలిపారు. వెంటనే లక్ష్మీభవాని సైతం ఉపేంద్రరెడ్డికి ఫోన్ చేయగా స్పందించలేదు. దీంతో అతని గదిలో ఉంట ఉన్న స్నేహితుడికి పోన్ చేయగా ఉపేంద్రరెడ్డి గుండెపోటుతో మృతిచెందదాన్ని చెప్పారు. వెంటనే ఆవిషయాన్ని కుమార్తె తల్లిదండ్రులకు తెలియచేయడంతో వారు కుప్పకూలిపోయారు. చేతికొచ్చిన ఒక్కగానొక్క కొడుకు గుండెపోటు మృతిచెందడంతో గుండెలదిరలేలా కన్నీటి పర్యాంతమయ్యారు. రోజు ఫోన్లో మాట్లాడే తన కొడుకు ఇకలేడా. వారు చేసిన రోధనలతో కాలనీ శోకసముద్రంలో మునిగిపోయింది. వారిని ఓదార్చడం ఎవరీ తరం కాలేదు. మృతదేహాన్ని వైద్యశాలకు తరలించామని, పోస్టుమార్ధం అనంతరం ఇండియాకు పంపనున్నట్లు ఉపేంద్రరెడ్డి స్నేహితులు సమాచారం అందించారు. ఫోన్లో పరామర్శించిన ఎమ్మెల్యే కాకర్ల విషయం తెలుసుకున్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మృతుడి తండ్రి సూరా రామకృష్ణారెడ్డికి ఫోన్ చేసి పరామర్శించారు. అధైర్యపడవద్దని, ధైర్యంగా ఉండాలని సూచించారు. జర్మనీలో అతని స్నేహితుడి ఫోన్ నెంబర్ నాకు పంపండి. వివరాలు తెలుసుకొని అక్కడి అధికారులతో చర్చించి ఇండియాకు త్వరితగతిన మృతదేహం పంపేలా చర్యలు చేపడతామని, అన్నివిధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# ప్రతిఒక్కరికి 200 రోజులు పనిదినాలు కల్పించాలి




ఉదయగిరి, మేజర్‌న్యూస్ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలకు 200 రోజులు పని కల్పించడంతో దినసరి వేతనం రూ.800లు చెల్లించాలని జిల్లా రైతు సంఘం నాయకు డు శ్రీరాములు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు విరమించుకోవడంతోపాటు విద్యుత్ ట్రూఆఫ్ చార్జీలను రద్దు చేయాలన్నారు. మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో వలసల నివారణకు పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్‌ను పూర్తి చేయడంతోపాటు సీతారాంసాగర్ ప్రాజెక్టును నిర్మించాలన్నారు. ఉదయగిరి-నం దవరం, ఉదయగిరి-బండగానిపల్లి ఘా ట్రోడ్డు నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 26న చేపట్టే దేశవ్యాప్త ధర్నా కార్యక్రమానికి ప్రతిఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కాకు విజయమ్మ, రైతు సంఘం నాయకులు కాకు వెం కటయ్య, కోడె రమణయ్య, గడ్డం నాగేశ్వరరావు, షేక్ నాయబ్, వెంకటేశ్వర్లు, మస్తాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంజనాద్రి నగర్‌లో అయ్యప్ప స్వాములకు భిక్ష



బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ : బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని రామకృష్ణ నగర్‌లో అయ్యప్ప స్వామి భజన కార్యక్రమం జరిగింది. కౌన్సిలర్ వీర్ల ప్రసాద్ ఆధ్వర్యంలో భజన కార్యక్రమాన్ని నిర్వహించి అయ్యప్ప స్వాములకు భిక్షా ఏర్పాటు చేశారు. దీంతో ఆ ప్రాంతమంతా ఓ పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ప్రసాద్ స్వామి మాట్లాడుతూ.. తమ గృహం వద్ద అయ్యప్ప స్వాములతో భజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. అంతేకాక అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేయడం పుణ్య కార్యక్రమమని చెప్పారు. ఇలా వచ్చేనెల 10వ తేదీ వరకు అంజనీ గార్డెన్స్ లో అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేస్తామని చెప్పారు. అయ్యప్ప స్వాములు అందరూ వచ్చి భిక్ష కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. తమను తమ కుటుంబ సభ్యులను ఆశీర్వదించాలని తెలిపారు. ఆ అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## అబ్దుల్ అజీజ్‌ను కలిసిన కోటంరెడ్డి



నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : నుడా చైర్మన్‌గా నియమితులైన కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌ను హరనాథపురంలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అజీజ్‌ను ఆయన శాలువాతో సత్కరించారు. అనంతరం ఆలింగనం చేసుకుని తన అభిమానాన్ని చూపారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



ఉదయగిరి, మేజర్‌న్యూస్ : విద్యార్థులు విద్యార్థి దశ నుంచే చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని చక్కగా చదువుకుని జీవిత లక్ష్యాన్ని సాధించాలని ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఆదేశాల మేరకు.. స్థానిక మేకపాటి వెంకురెడ్డి మెమోరియల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాలు సైబర్ నేరాలు, సామాజిక రుగ్మతల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మాధవద్రవ్యాలతో తమ జీవితాలను నాశనం చేసు కోవద్దన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రతిఒక్కరు సమష్టిగా కృషి చేయాలన్నారు. సెల్ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలన్నారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండి జాగ్రత్తలు వహించాలన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఉదయగిరి, మేజర్‌న్యూస్ : స్థానిక 132 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లో మరమ్మత్తుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఇన్చార్జి ట్రాన్స్కో ఏఈ ఖుద్దూస్ బాషా శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయగిరి, వరికుంటపాడు మండలాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంటకు త్రీఫేజ్ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. సీతారామపురం మండలం కుర్రపల్లి సబ్స్టేషన్ పరిధిలో ఆయా సమయాల్లో పూర్తిగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. కావున వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# డ్రగ్స్ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తుంది

కలువాయి, మేజర్‌న్యూస్ : డ్రగ్స్ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తుందని కలువాయి ఎస్ఐ సుమన్ తెలిపారు. కలువాయి గ్రామంలో ఉమా మహేశ్వరి కళ్యాణమండపంలో కలువాయి ఎస్ఐ సుమన్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ సూచనల మేరకు విద్యార్థులకు యాంటీ డ్రగ్స్, యాంటీ ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రగ్స్ వాడకం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యల గురించి విద్యార్థులకు ఎస్ఐ వివరించారు. చాలామంది యువత సరదాగా మొదలుపెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని కాబట్టి విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు హితవు పలికారు. ఎలాంటి పదార్థాలు డ్రగ్స్ కిందకి వస్తాయి వాటికి విద్యార్థులు ఏ విధంగా ఆకర్షితులు అవుతారు అనే అంశాల గురించి విపులంగా వివరించారు. యువత దేశానికి పట్టు కొమ్మలని వారు మంచి ఆలోచనలు కలిగి ఉండాలని సమాజాభివృద్ధికి తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు. ఒక వ్యక్తి డ్రగ్స్‌కి అలవాటు అయితే మాన్పించడం చాలా కష్టమని డ్రగ్స్ వినియోగం వల్ల ఆ వ్యక్తి ఏం చేస్తాడో తనకే తెలియదని, మత్తులో నిద్రిస్తాడని, క్రూరమైన ఆలోచనలు కలిగి ఉంటాడని తెలియజేశారు. విద్యార్థులు తమ



పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు అనుమానం వచ్చినా, విక్రయిస్తున్నట్టు తెలిసిన పోలీసులకు సమాచారం అందివాలని అప్పుడు మాత్రమే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులు, సామాన్య ప్రజలు పోలీసు వారికి తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శేషగిరిరావు, హై స్కూల్ హెచ్ఎమ్ అబ్బాస్ అలీ, సీనియర్ అసిస్టెంట్ తిరుమల రావు, ఫారెస్ట్ అధికారి నాగులు, రిటైర్డ్ టీచర్ మల్లికార్జున్, విద్యార్థులు, యువకులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలి



అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ : బాల్య వివాహాల పట్ల అందరూ తగిన అవగాహన పెంపొందించుకోవాలని ఏఎస్పేట మండల ఐసిడిఎస్ సూపర్వైజర్లు పి.విజయలక్ష్మి జి కస్తూరి తెలిపారు. శుక్రవారం ఏఎస్పేట మండలంలోని అనుమసముద్రం గ్రామంలో కిషోర వికాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18 సంవత్సరాల లోపు మహిళలు 21 సంవత్సరాల లోపు పురుషులు వివాహాలు చేసుకోవాలని తెలిపారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని తెలిపారు. అందరి ఆరోగ్యం దృష్ట్యా బాల్యవివాహాలను ప్రభుత్వం నిరోధించిందని పేర్కొన్నారు. బాల్య వివాహాల వల్ల అనేక ఇబ్బందులు అసౌకర్యాలు ఉన్నాయని పేర్కొన్నారు. కిశోర బాలికలు విద్యార్థులు తగిన అవగాహనతో బాల్య వివాహాలను నిరోధించాలని సూచించారు. అలాగే సమాజంలో ప్రతి ఒక్కరూ తమవంతుగా బాల్యవివాహాల అరికట్టేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సర్తాజ్, ఆశ మంజుల, అంగన్వాడి కార్యకర్తలు సిహెచ్ రూతమ్మ, కే.ప్రసన్న, షేక్ జరిందాస్, డి.పుష్ప కళ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం : జలదంకి ఎస్ఐ

జలదంకి, మేజర్‌న్యూస్ : డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని జలదంకి ఎస్ఐ లతీఫున్నీసా పిలుపునిచ్చారు. శుక్రవారం మాదక ద్రవ్యాల వినియోగం, వాటి దుష్పరిణామాలపై మండల కేంద్రమైన జలదంకి లోని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని జలదంకి ఎస్ఐ లతీఫున్నిసా నిర్వహించారు. నెల్లూరు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఐపీఎస్, కావలి డీఎస్పీ శ్రీధర్‌ల ఆదేశాల మేరకు పోలీసులు డ్రగ్స్ యాంటీ డ్రగ్స్, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిషేధిత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల మత్తులో జీవితాలు పాడుచేసుకోవద్దని, ప్రస్తుతం గంజాయి, బ్రౌన్ షుగర్, హెరాయిన్, కొకైన్, చెరస్ తదితర మాదక ద్రవ్యాలకు బానిసలై, కొంత మంది యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్షణ కాలం సంతోషం కోసం విద్యార్థులు నూరేళ్ల జీవితంలోని వెలుగును దూరం చేసుకుంటున్నారని స్పష్టం చేశారు. డ్రగ్స్ నేరుగా మెదడు, కేంద్ర నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతాయన్నారు. వాటిని వాడే కొద్దీ శరీరంలోని ఇతర వ్యవస్థలపైనా దుష్ప్రభావాలు చూపుతాయని వివరించారు. శరీరంలో ప్రధాన




అవయవాలైన గుండె, మెదడు, లివర్, ఊపిరితిత్తుల పని తీరు మందగించే ప్రమాదం ఉందని తెలిపారు. డ్రగ్స్ వాడినా, రవాణా చేసినా చట్ట ప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమ మద్యం, నాటుసారా, మాదకద్రవ్యాలు, అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం పోలీసు శాఖకు అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ హరిబాబు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జన్మదిన వేడుకలు

నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : కోవూరు శాసనసభ్యురాలు, టిటిడి పాలకమండలి సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జన్మదినం సందర్భంగా నెల్లూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి బీసీ (ముదిరాజ్) సాధికార సమితి కన్వీనర్ పిఎల్ రావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలు నిర్వహించారు. నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కోవూరు నియోజకవర్గం నుండి పోటీ చేసి కోవూరు చరిత్రలో ఎన్నడూలేని మెజారిటీతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికయిన తరువాత నియోజకవర్గ అభివృద్ధికి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి



అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్పేట మండలం చిరమన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ జ్యోతి రాణి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని జువ్వలగుంటపల్లి గ్రామంలో రోగులను పరీక్షించారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి మందులను అందజేశారు. అనంతరం డాక్టర్ జ్యోతి రాణి మాట్లాడుతూ.. ప్రస్తుతం విష జ్వరాలు అవకాశాలు ఉన్నాయని ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దోమ కాటు వల్ల వచ్చే మలేరియా టైఫాయిడ్ జ్వరాలు వస్తాయని వాటి బారిన పడకుండా ముందస్తుగా దోమతెరలు వాడాలని సూచించారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. గ్రామంలో పలు ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలపై విద్యార్థులకు అవగాహన



సైదాపురం, మేజర్‌న్యూస్ : నెల్లూరు జిల్లా సైదాపురం మండలం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందు విద్యార్థులకు రాపూర్ ప్రాజెక్ట్ సీడీపీఓ సునంద ఆధ్వర్యంలో బాల్య వివాహాలు అరికట్టడం గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్సి షహనాజ్ మాట్లాడుతూ.. బాల్యవివాహాలను అరికట్టేందుకు వంద రోజులపాటు బేటి బచావో బేటి బడావో అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాల్యవివాహాలు అరికట్టడానికి హెల్ప్ లైన్ నెంబర్లు. 181, 1098, 112, 100, ఎప్పుడు ఎలా ఉపయోగించుకోవాలని ఎలాంటి సందర్భాల్లో ఉపయోగపడతాయో విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన



అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ : ఏఎస్పేట మండలంలోని వేల్పుల గుంట గ్రామంలో పొగాకు పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏవో రజిని ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన కార్యక్రమానికి ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి.దేవసేనమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పొగాకు బదులుగా ప్రత్యామ్నాయంగా మినుము శనగ పెసర లాంటి పప్పు ధాన్యాల సాగుపై అవగాహన కల్పించారు. పప్పు ధాన్యాల సాగు చేసి మానవాళి ఆరోగ్యమును కాపాడాలని పప్పు ధాన్యం వల్ల ఉత్పత్తి పెంచాలని సూచించారు. రైతుల తఆదాయం పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పీఓ ఛైర్మన్ నేలపాటి శ్రీనివాసులు నాయుడు, ఏఈఓ చిరంజీవి, వివిఎ జి.హేమంత్ నవాజ్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నిత్యవసర సరుకులను అందించేందుకు ప్రత్యేక కేంద్రం

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** సరసమైన ధరలకు నిత్యావసర సరుకులను వినియోగ దారులకు అందించేందుకు ప్రతి మండలంలో ప్రత్యేక కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం నెల్లూరు కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో జిల్లా స్థాయి ధరల నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపిక చేసిన కేంద్రాల్లో, రైతు బజార్లలో పామాయిల్ ప్యాకెట్‌ను 110 రూపాయలకే వినియోగదారులకు అందించాలన్నారు. పారదర్శకత కోసం ఈ ధరలను సూచించే స్పష్టమైన బోర్డు ఉండేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం సరసమైన ధరలకు అందిస్తున్న నిత్యావసర సరుకులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరకు పామాయిల్ అమ్మకపోతే, అలాంటి వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం తయారుచేసిన ప్రత్యేక యాప్‌లో హెూల్ సేల్ షాపుల్లోని నిల్వలను నమోదు చేయాలన్నారు. అదేవిధంగా రైతు బజార్లలో నాణ్యమైన ఉల్లిపాయలు కిలో 35 రూపాయలకే అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నార. అదేవిధంగా ధరల నియంత్రణ కమిటీ సమావేశంను




తరచుగా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. అలాగే ధరల నియంత్రణ సెల్‌ను కొత్తగా ఏర్పాటు చేసామని, ప్రతిరోజూ ఒక హెూల్ సేల్, ముగ్గురు రిటైల్ వ్యాపారస్తుల నుండి ధరల వివరాలు సేకరించి నివేదిక పంపాలన్నారు. ఈ సమావేశంలో డీఎస్ఓ వెంకటరమణ, మార్కెటింగ్ శాఖ ఏడి అనిత, పౌరసరఫరాల డి ఎం.నరసింహారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, వివిధ ఆయిల్ వ్యాపారస్తులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## శాసన మండలిలో ప్రశ్నను లేవనెత్తిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై శాసనమండలిలో శుక్రవారం ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాలలో పనిచేస్తున్న 1600 మందికి పైగా ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల సమస్యల గురించి గిరిజన శాఖ మంత్రిని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏ ఒక్క వ్యవస్థలో ఉపాధ్యాయులు ఔట్సోర్సింగ్ పద్ధతిలో లేదని ఒక్క గిరిజన సంక్షేమ శాఖలోనే 2017లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం అవుట్సోర్సింగ్‌లో చేర్చారని పేర్కొన్నారు. దీని కారణంగా వీరికి గత ప్రభుత్వంలో జీతాలు పెంచడానికి వీరికి సపరేట్ క్యాటగిరి లేనందున ఇబ్బందులు వచ్చాయన్నారు. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులందరినీ కాంట్రాక్ట్ పద్ధతిలోకి మార్చి మినిమం టైం స్కేల్ ఇవ్వడంతోపాటు అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. 2024 డీఎస్సీలో ఈ టీచర్లను వేకెన్సీ చూపే ఆలోచన విరమించుకోవాలని కోరారు. ఇందుకు సంబంధించి మంత్రి పాక్షికంగా సమాధానం చెబుతూ తప్పకుండా జీతాలు పెంపు గురించి ఆలోచిస్తామని చెప్పారు. గిరిజన సంక్షేమ పాఠశాలల ఔట్ సోర్సింగ్ టీచర్లకు అండగా నిలబడి అన్ని రకాలుగా పోరాడుతామని తెలియజేశారు.

# ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ఆర్టీసీ రీజీన్ పరిధిలో ప్రయాణికులకు మెరుగైన రవాణా సేవలందించడమే ఆర్టీసీ సంస్థ ప్రధాన లక్ష్యమని ఆర్ఎం ఎం.మురళీబాబు పేర్కొన్నారు. ఆయన శుక్రవారం ఉదయగిరి ఆర్టీసీ డిపోను సాధారణ తనిఖీలో భాగంగా సందర్శించి డిపోలోని అన్నీ విభాగాలను తనిఖీచేసి,రికార్డులు పరిశీలించి సిబ్బందికి సూచనలు, సలహాలు అందించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ.. రీజియన్ పరిధిలోని అన్నీడిపోలు లాభాల బాటలో నడిపేందుకు కృషి చేస్తున్నాయన్నారు. ఆర్టీసీలో కొత్తగా సమయపాలన మాసోత్సవాలు ఈనెల 16నుంచి డిసెంబర్ 15 పతేదివరకు జరుపుతున్నామన్నారు. అలాగే ఈపీకె తక్కువగా వున్న సీతారాంపురం మార్గంలో గిఫ్టస్కీం ప్రవేశపెట్టామన్నారు. రోడ్డుప్రమాదాలు జరక్కుండా ఆర్టీసీ, హైర్ బస్ డ్రైవర్లకు జోనల్ కార్యాలయంలో శుక్రవారం నుండి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నా మన్నారు. గ్యారేజీలో షెడ్యూల్ త్రి పర్యవేక్షణలో కొత్తగా మార్పులు తెచ్చామన్నారు. డ్రైవర్స్ హ్యాపీనెస్ వీక్ కొత్తగా ప్రవేశ పెట్టామన్నారు. ప్రతినెలా 1వతేదినుండి 7వతేదీవరకు డ్రైవర్లు ఆర్డీలో సూచించిన సమస్యలను గ్యారేజీ సిబ్బంది1,2,3 తేదిల్లో రికార్డుచేసుకుని 4, 5, 6, 7



తేదిల్లో పరిష్కరించి డ్రైవర్లకు తెలియజేస్తారన్నారు. జిల్లాలోకార్గో, ఆర్టీసీ ఖాళీస్థలాల అద్దెలద్వారా ఆదాయం పెంచుకునేందుకు కృషి చేస్తున్నాయన్నారు. రీజియన్ పరిధిలో 640 ఆర్టీసీ, 139 ప్రియివేట్ బస్సులు ఉన్నాయన్నారు. ఆర్టీసీ రాయితిపథకాలను 3లక్షల 22 వేల 512 మంది వినియోగించుకుని ప్రయాణిస్తున్నారన్నారు.

# మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** నేతాజీ డిగ్రీ కళాశాల విద్యార్థులకు వింజమూరు ఎస్ఐ వీరప్రతాప్ గంజాయి మాదక ద్రవ్యాలు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వీరప్రతాప్ మాట్లాడుతూ.. యువత గంజాయికి దూరంగా ఉండాలని, గంజాయి వలన యువత భవిష్యత్తు పాడుచేసుకోవద్దని తెలియజేశారు. పోలీస్ శాఖ మాదక ద్రవ్యాలపై ప్రత్యేక



దృష్టి సారిస్తుందని కనుక యువత ఇలాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో నిబంధనలు పాటించి, జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలన్నారు. విద్యార్థులు కలిసి మెలిసి చదువుకోవాలని, ర్యాగింగ్‌కి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కమిషనర్ ను కలిసిన మెప్మా నూతన పీడీ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) నెల్లూరు జిల్లా నూతన ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఏ.రాధమ్మ నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజను శుక్రవారం కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## మైపాడు బీచ్ అభివృద్ధికి సహకరించండి



**కోవూరు, మేజర్‌న్యూస్ :** కనిగిరి రిజ ర్వాయర్‌ను పర్యాటక కేంద్రంగా అభి వృద్ధి చేయాలని కోరారు కోవూరు ఎమ్మె ల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి. శాసనసభ సమావేశాల సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. మైపాడు పరిసరాలలో చాముం డేశ్వరి అమ్మవారి ఆలయంతోపాటు పలు దేవాలయాలు వున్న నేపథ్యంలో మైపాడు బీచ్‌ను మరింత అభివృద్ధి చేస్తే ఆ ప్రాంతం ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం గా రూపుదిద్దుకుంటుంది అన్నారు. తీర ప్రాంత పర్యాటక రంగం పై దృష్టి సారించాలని ఆమె పర్యాటక మంత్రిని కోరారు. దీంతో స్థానికులకు ఉపాధితో పాటు ఆ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుంది అన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచనకు రాష్ట పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ స్పందిస్తూ రాష్టంలో పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. మైపాడు బీచ్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఎన్‌సీసీ విద్యార్థులు రక్తదానం




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ నిర్వహిస్తున్నటువంటి బ్లడ్ సెంటర్ ఆద్వర్యంలో శుక్రవారం ఎన్.దినేష్, లెఫ్టినెంట్ కల్నల్ రజిత్ సేన్ గుప్తా, సుబేదారు సిహెచ్.ప్రసాద్, సీటీఓ, కృష్ణ చైతన్య డిగ్రీ కాలేజీబీ బి.పెంచల ప్రసాద్, ఏఎన్ఓ. లెఫ్టినెంట్, రావు'స్ డిగ్రీ కాలేజీ ఎన్.సురేశ్, సీటీఓ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల సహకారముతో 43 మంది ఎన్‌సీసీ విద్యార్థులు 2(ఏ) ఈఎంఈ ఎన్‌సీసీ యూనిట్, ఏకే.నగర్ నందు రక్త దానం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్.వరప్రసాద్, ఎంబీబీఎస్, బి.భాస్కర్ రావు, మోటివేటర్/కౌన్సిలర్, ఏ.కృష్ణవేణి, స్టాఫ్ నర్స్, ఏం.వెంకటేష్, టెక్నీషియన్ ఇతర రెడ్ క్రాస్ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## మూలస్థానేశ్వరుని సన్నిధిలో లక్షదీపోత్సవం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** కార్తీకమాసం సందర్భంగా శుక్రవారం నెల్లూరు మూలాపేట శివాలయంలో భక్తులు వేకువనే స్వామి సన్నిధిలో దీపం వెలిగించి స్వామిని దర్శించి అభిషేకాలు చేశారు. ఈ సమయంలో కార్తీక శుక్రవారం రోజున విష్ణువుతో పాటు లక్ష్మీదేవి, పార్వతీ దేవిని భక్తి శ్రద్ధలతో ఆరాధించడం వల్ల సకల శుభాలు కలుగుతాయని, సంపద కూడా పెరుగుతుందని, తమ కుటుంబం సుఖ సంతోషాలతో ఉంటుందని చాలా మంది నమ్ముతారు. ఈ సందర్భంగా కార్తీక శుక్రవారం పూట కొన్ని పనులను కచ్చితంగా చేయాలి. అలా చేస్తే మీ ఇంట్లో లక్ష్మీదేవి తప్పకుండా నివాసం ఉంటుందని పండితులు చెబుతున్నారు.అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు తీసుకుని స్వామిని భక్తితో పూజించినారు.సాయంత్రం వేళ స్వామి వారి గుడిలో భక్తులు దీపం వెలిగించిన పిమ్మట తిరుమల తిరుపతి దేవస్థానం, మూలస్థనేశ్వర స్వామి దేవస్థానం వారు స్వామి వారికి లక్షదీపోత్సవం చేసినారు. ఈ కార్యక్రమంకు భక్తులు విశేషంగా పాల్గొని స్వామిని పూజించారు. లక్షదీపోత్సవంలో ఆలయ కార్యనిర్వహణాధికారి జె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# బేతనిపేటలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మేజర్ పంచాయితీలో బేతనిపేటలో ఎన్ఆర్ జీసీ ఐదు లక్షల నిధులతో సిమెంట్ రోడ్డును బోగోలు పంచాయతీ ఇన్‌చార్జ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు చిలకపాటి వెంకటేశ్వర్లు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమలేష్ పర్యవేక్షణలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు బోగోలు పంచాయతీలో పెండింగ్‌ల ఉన్న సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ, ఎలక్ట్రికల్ అన్ని పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గడిచిన ఐదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వ పాలనలో బోగోలు పంచాయితీ అభివృద్ధిలో కుంటుపడిందని, కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాన్ని ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నారని, పెండింగ్లో ఉన్న సమస్యలను పూర్తయ్యేలా సంబంధిత అధికారులను సమన్వయం చేసుకొని ముందుకు వెళ్తున్నామని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు, కావలి నియోజకవర్గ అభివృద్ధికి కావ్య క్రిష్ణారెడ్డి అవసరమని, కావలి ప్రజలు అభివృద్ధినీ కోరుకున్నారు. కాబట్టి అత్యధిక మెజార్టీతో గెలిపించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోచిపాతల సంజయ్, ఎన్‌కే సుభాని, స్థానిక టిడిపి నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# మాద్యక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన




**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమ వుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని, ఈవ్ టీచింగ్– ర్యాగింగ్, సైబర్ క్రైమ్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ.. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించ డానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామని 112 లేదా సమీపంలో పోలీస్ వారికి తెలియజేయాలని, విద్యార్థులపై ర్యాగింగ్‌కు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలుంటాయని భవిష్యత్తు కోల్పోతారని తెలిపారు. అంతేకాకుండా పిల్లలు ఫోన్లకు దూరంగా ఉండాలని సైబర్ నేరగాళ్ల గురించి అవగాహన కల్పిస్తూ పిల్లల యొక్క భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని దృష్టి మీ యొక్క లక్ష్యం చేరుకోవాలని మీ తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న ఆశలను నిర్వర్తించాలని మంచి స్థాయిలో మీరు నిలబడాలని ఎస్ఐ క్రాంతి కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహసిల్దార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యూటీఎఫ్ మహాసభలు




ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : ఆత్మకూరు, ఎల్ఆర్ పల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ స్వర్ణోత్సవ మండల మహాసభ శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు మండల అధ్యక్షులు ఎస్.మోహన్‌రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నెల్లూరుజిల్లా అధ్యక్షులు చలపతి శర్మ, జిల్లా కార్యదర్శి ఎం.గంగాధరం, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు మల్లికార్జున, మర్రిపాడు మండల యూటీఎఫ్ అధ్యక్షులు సుధాకర్, రిటైర్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సుధాకర్ రావు, ఆత్మకూరు మండల అసోసియేట్ అధ్యక్షురాలు ఎస్.ప్రసూన, ఆత్మకూరు మండల యుటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ఖాదర్ భాషా, యూటీఎఫ్ సీనియర్ నాయకులు బి.శివ ప్రసాద్ రావు, కార్యకర్తలు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ.. అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలుగా చెన్నుపాటి లక్ష్మయ్య, అప్పారి వెంకటస్వామి, మైనేని వెంకటరత్నం, దాచూరి రామిరెడ్డి వంటి ప్రముఖులచే యుటిఎఫ్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తిచేసుకునే సందర్భంలో జరుపుకుంటున్న అటువంటి ఈ మహాసభలో యుటిఎఫ్ సాధించినటువంటి ఘన విజయాలను ప్రస్తావించుకోవడం ఎంతైనా అవసరం అని అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ఉద్యోగ ఉపాధ్యాయుల ముందు ఉన్నటువంటి పెద్ద సమస్య సాధించవలసినటువంటి సమస్య సిపిఎస్ రద్దు అని, 'సీపీఎస్ అంతం యూటీఎఫ్ పంతం' అనే నినాదంతో సిపిఎస్ రద్దు కార్యక్రమాన్ని యూటీఎఫ్ ముందుకు తీసుకు వెళుతున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నూతన కార్యావర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడుగా హెచ్. మురళీకృష్ణ, అధ్యక్షుడుగా ఎస్.మోహనరావు, సహాధ్యక్షులుగా ఎస్కె ఇమాంబాషా, ఎస్వి ప్రసూన, ప్రధాన కార్యదర్శిగా ఎస్కె ఖాదర్ బాషా, కోశాధికారిగా ఎస్కె మస్తాన్ షరీఫ్‌లను ఎన్నుకున్నారు.

# వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలి



**కలువాయి, మేజర్‌న్యూస్ :** వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని రాపూరు విద్యుత్ శాఖ ఏడీ సురేష్ అన్నారు. విద్యుత్ సమస్య లేకుండా చూడాలని తెలిపారు. కలువాయి సబ్ స్టేషన్‌ను ఆయన పరిశీలించారు. సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ ఉద్యోగులు జాగ్రత్తలు పాటిస్తూ సేవలు అందించాలన్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే వాటిని పరిష్కరించాలన్నారు. డిపార్ట్మెంట్ పరంగా ఉన్న విద్యుత్ సిబ్బంది సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని వాళ్లకు తెలిపారు. అనంతరం సబ్ స్టేషన్ని పరిశీలించారు.

## రెవెన్యూ గ్రామాలు విభజనకు గ్రామసభ



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** చేజర్ల మండలంలోని కోటితీర్థం రెవెన్యూ గ్రామం, తూర్పుకంభంపాడు, కోటితీర్థం రెవిన్యూ గ్రామాలుగా విభజించుటపై శుక్రవారం కోటితీర్థం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు చేజర్ల మండల ఇన్‌చార్జ్ తహశీల్దారు మస్తానయ్య అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. సదరు గ్రామసభ నందు కోటితీర్థం రెవిన్యూ గ్రామ విభజనపై తహశీల్దారు మండల అభివృద్ధి అధికారి వారు, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో చర్చించి, వారికి గల అభ్యంతరాలను తేదీ: 25/11/2024 నాటికి లిఖిత పూర్వకంగా వ్రాసి చేజర్ల తహశీల్దారు వారి కార్యాలయంకు ఇవ్వవలసినదిగా తెలియజేశారు.

## సాంఘిక రుగ్మతుల పట్ల అవగాహన అవసరం

**ఆత్మకూరు డీఎస్పీ వేణుగోపాల్**




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సాంఘిక రుగ్మతుల నివారణ అనే అంశంపై నెల్లూరు జిల్లా ఆత్మకూరులో శుక్రవారం పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఆదేశాలతో డిఎస్పీ కె.వేణుగోపాల్, సీఐ జి.గంగాధర్ ఆధ్వర్యంలో పట్టణంలోని రవితేజ కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎస్ఐ జిలాని, పట్టణ ప్రజలు ఆటో వర్కర్స్, పోలీస్ సిబ్బంది హాజరయ్యారు. ఈ సమావేశం ఉద్దేశించి ఆత్మకూరు డీఎస్పీ వేణుగోపాల్, సీఐ గంగాధర్, ఎస్ఐ జిలానీలు ప్రసంగించారు. చెడు అలవాట్లకు బానిసైతే అది ఆ వ్యక్తి కుటుంబంపై, సమాజంపై ప్రభావం చూపుతుందని సూచించారు. గుట్కా, మట్కా, గంజాయి, జూదం, బెట్టింగ్, ఆన్‌లైన్ వ్యవహారాలు మత్తు పదార్థాలు సేవించడం, పేకాట లాంటి చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని అలా చెడు వ్యసనాలకు చెడు అలవాట్లకు బానిసలు అయితే అది మీ జీవితం పై ప్రభావం చూపిస్తూ కుటుంబ వ్యవస్థను తీవ్ర ఇబ్బంది కలుగజేస్తుందని దాని ద్వారా సమాజంపై కూడా చెడు ప్రభావం కలుగుతుందని వీటిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## డ్రగ్ పై అవగాహన కార్యక్రమం

**దగదర్తి, మేజర్‌న్యూస్ :** దగదర్తి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం దగదర్తి ఎస్ఐ జంపాని కుమార్ ఆధ్వర్యంలో డ్రగ్ రహిత ఆంధ్ర ప్రదేశ్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. డ్రగ్స్ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ ప్రపంచ మానవాళికి పెనుభూతంలా పరిణమించిన మాదక ద్రవ్యాలు, గంజాయి, గుట్కా వినియోగం వలన యువత భవిష్యత్తులో వివిధంగా వారి జీవితాలు పాడవుతాయని, ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల జోలికెళ్ల రాదని, ప్రస్తుతం మనం చేస్తున్న పనులు భవిష్యత్ లో తీవ్ర పరిణామాలు భరించాల్సి వస్తుంది అని , మత్తు పదార్థాలకు బానిసైతే మానసిక స్థితి చాలా ప్రమాదకరంగా మారి నేర ప్రవృత్తి వైపు జీవితం మారిపోతుందని తెలిపారు. గంజాయి లాంటి డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలను రవాణా చేసినా, అమ్మినా, సేవించినా కేసులు నమోదు చేయబడతాయని, ఒకసారి డ్రగ్ కేసుల్లో పట్టుబడితే భవిష్యత్తులో ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు పొంద లేరని, పాస్ పోర్ట్, వీసాల వంటివి రావని హెచ్చరించారు. డ్రగ్స్ వినియోగిస్తే 6 నెలల నుండి ఒక సంవత్సరం వరకు, డ్రగ్స్‌ను కలిగి ఉన్నా లేదా అమ్మినా పది నుండి 20 సంవత్సరాలు, డ్రగ్స్ సంబంధిత నేరాలను ప్రోత్సహిస్తే పది నుండి 20 సంవత్సరాలు జైలు శిక్ష, జరిమానా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఆధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.